అక్షర దర్బార్

వెల ₹5

www.aksharadarbar.com

voice of the people

మంగళవారం 17, డిసెంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :267 | పేజీలు :04

పేదల ఇళ్ల జోలికి హైడ్రా వెళ్లదు

- అనుమతులు లేని కట్టడాలను కూల్చివేస్తాం
- కూల్చివేతలపై కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు

06

జమిలి బిల్లుపై ఓటింగ్‌కు డుమ్మా

20మందికిపైగా ఎంపీలకు బీజేపీ నోటీసులు

06

ఏఈవో బరితెగింపు

రైతుబీమా డబ్బులకు ఎసరు !

- బాధితురాలి అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని సంతకాలు
- రూ.5 లక్షలు తన ఖాతాలోకి ట్రాన్స్‌ఫర్..
- ఆలస్యంగా గుర్తించి నిలదీసిన కుటుంబసభ్యులు
- చెల్లని చెక్ అందించి చేతులు దులుపుకున్న వైనం
- కురవి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు..
- గతంలో పనిచేసిన ప్రాంతాల్లోనూ ఏఈవోపై ఆరోపణలు..

05

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబీమా పథకంలో అవినీతి, అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. కొందరు వ్యవసాయ శాఖ అధికారుల బరితెగింపుతో పథకం పక్కదారి పడుతోంది. ఇలాంటి ఘటనే మానుకోట జిల్లాలో చోటుచేసుకుంది. మరణించిన రైతు కుటుంబానికి రైతుబీమా నగదును అందించాల్సిన వ్యవసాయశాఖ ఎక్స్‌టెన్షన్ అధికారి (ఏఈవో) బాధిత కుటుంబ నిరక్షరాస్యతను ఆసరా చేసుకొని డబ్బులు కాజేశాడు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం గుండ్రాతిమడుగు గేటు తండాలో ఈ సంఘటన జరిగింది. బాధితురాలి కథనం ప్రకారం గుండ్రాతిమడుగు గేటు తండాకు చెందిన గిరిజన రైతు ఈ ఏడాది జూన్ 9న మృతి చెందాడు. నామినీగా ఉన్న ఆయన భార్య బానోత్ ఇరానీ స్థానికుల సహాయంతో రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకున్నారు. అక్టోబర్ 10న బీమా సొమ్ము ఐదు లక్షల రూపాయలు ఇరానీ ఖాతాలో జమయ్యాయి. కానీ ఆ విషయం ఆమెకు తెలియ లేదు. ఇరానీ నిరక్షరాస్యురాలు కావడంతో... ఆమె అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న ఏఈవో బానోత్ కళ్యాణ్ రైతుబీమా సొమ్ము ను దిగమింగేందుకు స్కెచ్ వేశాడు.

–అక్షరదర్బార్, మహబూబాబాద్

రగడ

ఆజంజాహి కార్మిక భవన్ స్థలంపై దుమారం

- వస్త్ర వ్యాపారిపై వెల్లువెత్తుతున్న భూకబ్జా ఆరోపణలు
- కాంప్లెక్స్ భూమిపూజపై ఆగ్రహావేశాలు
- నిర్మాణాన్ని అడ్డుకుంటామంటున్న కార్మికులు
- ఆందోళనకు సిద్ధమవుతున్న కార్మిక సంఘాలు.. పలు పార్టీలు
- కార్మిక భవన్ స్థలాన్ని పరిశీలించిన బీజేపీ, సీపీఎం, ఎంసీపీఐ నేతలు

ఆందోళన చేస్తున్న నాయకులు

నిజాం హయాంలో నిర్మించిన ఆజంజాహి కార్మిక భవనం కాలగర్భంలో కలిసిపోవడం.. సుమారు ఎనిమిది దశాబ్దాలుగా కార్మికులకు సభలు, సమావేశాలకు వేదికగా ఉన్న స్థలంలో వాణిజ్య సముదాయం వెలుస్తుండటంతో వరంగల్ తూర్పున అగ్గి రాజుకుంటోంది. వరంగల్ నగరానికి చెందిన ఓ బడా వస్త్ర వ్యాపారి కార్మిక భవన్‌ను కబ్జా చేసి కోట్ల విలువైన స్థలాన్ని ఆక్రమించాడనే ఆరోపణలు వెల్లువెత్తుతుండగానే పాలకులు ఆయనకే అండగా నిలుస్తున్నారనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. గతంలో కార్మిక భవనం కబ్జాను అడ్డుకుంటామని చెప్పిన అధికార పార్టీ నేత ఇప్పుడు ఆ స్థలంలో వ్యాపారి కాంప్లెక్స్ నిర్మాణానికి జరిగిన భూమిపూజ కార్యక్రమానికి హాజరుకావడం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. భవనం కూల్చి కాంప్లెక్సు కట్టేందుకు యత్నించిన సదరు వస్త్ర వ్యాపారిని హెచ్చరిస్తూ గతంలో మావోయిస్టు పార్టీ సైతం లేఖను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే ఆజంజాహి కార్మిక భవన్ స్థలాన్ని కాపాడుకునేందుకు పలు పార్టీలు, కార్మిక సంఘాలు సిద్ధమవుతున్నాయి. అందులో భాగంగానే ఇవాళ బీజేపీ నాయకులు స్థలాన్ని పరిశీలించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం కలకలంరేపుతోంది. -అక్షరదర్బార్, వరంగల్

06

డెక్కన్ చిచ్చు!

పలిమెల మండలంలో భారీ భూకుంభకోణం !

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలో భావివాదం తీవ్ర దుమారం రేపుతోంది. నిబంధనలకు విరుద్ధంగా ఎస్సీ, ఎస్టీ రైతులకు చెందిన సుమారు 3 వందల ఎకరాల భూమి డెక్కన్ సిమెంట్ కంపెనీ పేర అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంతేగాక.. మంథని ఎమ్మెల్యే, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రమేయంతోనే ఈ భూదందా సాగుతోందన్న విమర్శలు వచ్చిపడుతున్నాయి. తన తమ్ముడికి కంపెనీలో వాటా కోసం అక్రమాలకు తెరలేపారని ప్రతిపక్షాలు విరుచుకుపడుతున్నాయి. కాంగ్రెస్ సర్కార్ త్వరలో తీసుకురానున్న భూమాత యాప్‌తో కోట్ల విలువైన భూములు కొల్లగొట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు సంచలన ఆరోపణలు చేయడం కలకలంరేపుతోంది. ఈనేపథ్యంలో ఇవాళ పుట్ట మధు మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించడంతో ఈ అంశం రాజకీయ రంగు పులుముకుంది. వివాదం మరింత ముదురుతున్నక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ నేడు మండలకేంద్రంలో రైతులతో సమావేశమై వివరాలు సేకరించడం గమనార్హం. -అక్షరదర్బార్, మహాదేవపూర్

- సిమెంట్ కంపెనీ పేర సుమారు 200 ఎకరాలు రిజిస్ట్రేషన్
- పరిశ్రమల మంత్రి, స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్ బాబుపై ప్రతిపక్షాల ఆరోపణలు
- తమ్ముడి కోసం పేదల భూములు లాక్కుంటున్నారని విమర్శలు
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు
- రాజకీయ రంగు పులుముకుంటున్న అంశం
- భూముల రిజిస్ట్రేషన్ అంశంపై కమిటీ ఏర్పాటుచేసిన కలెక్టర్
- బాధిత రైతులతో కాటారం సబ్ కలెక్టర్ భేటీ
- రికార్డులు పరిశీలించిన మయాంక్ సింగ్

02

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

- పలిమెల మండలంలో భారీ భూకుంభకోణం !
- సిమెంట్ కంపెనీ పేర సుమారు 200 ఎకరాలు రిజిస్ట్రేషన్
- పరిశ్రమల మంత్రి, స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుపై ప్రతిపక్షాల ఆరోపణలు
- తమ్ముడి కోసం పేదల భూములు లాక్కుంటున్నారని విమర్శలు
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్
- రాజకీయ రంగు పులుముకుంటున్న అంశం
- భూముల రిజిస్ట్రేషన్ అంశంపై కమిటీ ఏర్పాటుచేసిన కలెక్టర్
- బాధిత రైతులతో కాటారం సబ్ కలెక్టర్ భేటీ
- రికార్డులు పరిశీలించిన మయాంక్ సింగ్

డెక్కన్ చిచ్చు!

అక్షరదర్బార్, మహాదేవపూర్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలో భూవివాదం తీవ్ర దుమారం రేపుతోంది. నిబంధనలకు విరుద్ధంగా ఎస్సీ, ఎస్టీ రైతులకు చెందిన సుమారు 3 వందల ఎకరాల భూమి డెక్కన్ సిమెంట్ కంపెనీ పేర అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంతేగాక.. మంథని ఎమ్మెల్యే, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రమేయంతోనే ఈ భూదందా సాగుతోందన్న విమర్శలు వచ్చిపడుతున్నాయి. తన తమ్ముడికి కంపెనీలో వాటా కోసం అక్రమాలకు తెరలేపారని ప్రతిపక్షాలు విరుచుకుపడుతున్నాయి. కాంగ్రెస్ సర్కార్ త్వరలో తీసుకురానున్న భూమాత యాప్‌తో కోట్ల విలువైన భూములు కొల్లగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు సంచలన ఆరోపణలు చేయడం కలకలంరేపుతోంది. ఈనేపథ్యంలో ఇవాళ పుట్ట మధు మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించడంతో ఈ అంశం రాజకీయ రంగు పలుముకుంది. వివాదం మరింత ముదురుతున్న క్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ నేడు మండలకేంద్రంలో రైతులతో సమావేశమై వివరాలు సేకరించడం గమనార్హం.

అసలేం జరిగింది..

పలిమెల మండల శివారులో మఫేదార్ బాబు ఖాన్ వారసుడిగా కమాలుద్దీన్ 2008లో సుమారు 300 ఎకరాల భూమిని కొంతమంది బడాబాబులకు రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలుస్తోంది. ఆ భూమిని గత 30, 40 సంవత్సరాలుగా గ్రామస్తులు సాగు చేసుకుంటున్నారు. ఇట్టి భూమిని ఈనెల 9, 10వ తేదీల్లో రికార్డులో ఉన్న వ్యక్తులు డెక్కన్ సిమెంట్ కంపెనీకి రిజిస్ట్రేషన్ చేయడంతో వెలుగులోకి వచ్చింది. కాగా గతంలో మఖ్తదారులుగా ఉన్న వ్యక్తులు గ్రామంలోని కొంతమందికి భూసావు కోసం అప్పగించారని వాదనలు ఉన్నాయి. ఈ భూమి 2008 సంవత్సరం వరకు బాబు ఖాన్ పేర ఉండడంతో అప్పటి ప్రభుత్వంలో ఉన్న కొంతమంది బడా నాయకులు తక్కువ ధరకు అతని వారసునిగా తీసుకువచ్చిన కమాలుద్దీన్ తో రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వారు కాస్త ఆ భూమిని డెక్కన్ సిమెంట్ కంపెనీకి రిజిస్ట్రేషన్ చేయడంతో సాగు దారులైన రైతులు తమ భూమి తమకే కావాలని ఆందోళనలు చేపడుతున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. కొద్ది సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని తాము వదిలే ప్రసక్తి లేదని రైతులు చెబుతున్నారు.

మంత్రి కుటుంబానికి వాటా..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమల మండలంలో భారీ భూకుంభకోణం జరిగిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు తీవ్ర ఆరోపణలు చేశారు. గిరిజనులకు సంబంధించిన సుమారు 300 ఎకరాల భూమిని తమ కుటుంబ స్వలాభాల కోసం కాంగ్రెస్ నాయకులే డెక్కన్ సిమెంట్ కంపెనీకి రిజిస్ట్రేషన్ చేశారని అన్నారు. తన తమ్ముడికి 50 శాతం వాటా కోసం స్థానిక ఎమ్మెల్యే, ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు పేదల భూములను అక్రమంగా లాక్కుంటున్నారని మండిపడ్డారు. 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో కమాలోద్దీన్ అనే వ్యక్తి ద్వారా పలువురు కాంగ్రెస్ నాయకులు 300 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు. కానీ ఇప్పటి వరకు భూమిపైకి వారెవరు పోలేదని, రికార్డుల్లో మాత్రమే ఉండి ప్రస్తుతం ఆ భూమిని డెక్కన్ సిమెంట్ కంపెనీకి రిజిస్ట్రేషన్ చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. రైతులు ఇప్పటికీ ఆందోళన చేస్తూనే ఉన్నారన్నారు. తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మళ్లీ ఈ భూములపై కన్నేసి కాజేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అప్పట్లో రైతులకు పాస్ బుక్కులు కూడా ఉన్నాయని, కానీ వరదల కారణంగా అవి పనికిరాకుండా పోయాయన్నారు. మంత్రి తమ్ముని వాటా కోసం ఎమ్మార్వో ఆఫీస్‌లో కాకుండా దొంగ దారిలో డెక్కన్ సిమెంట్ కంపెనీకి రిజిస్ట్రేషన్ చేయడం అన్యాయమని పుట్ట మధుకర్ ఆరోపించారు. వెంటనే తహసీల్దార్‌పై చర్యలు చేపట్టాలని పేదల భూములు వారికి అందేలా సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ధరణి కాస్త భూమాతగా మారుతున్న తరుణంలో భూమాత సైట్‌లో కాస్తు కాలం ఉంటుందని తర్వాత కష్టమవుతుందని తొందరపడి ఈ రిజిస్ట్రేషన్లు చేయించినట్లు వివరించారు.

రికార్డుల పరిశీలన..

కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పలిమెల మండల కేంద్రంలో పర్యటించారు. స్థానిక రైతు వేదికలో బాధిత రైతులతో భేటీ అయ్యారు. మండల కేంద్రంలోని భూముల రిజిస్ట్రేషన్లపై మాట్లాడి వివరాలు సేకరించారు. రైతులతో కలిసి రికార్డులను పరిశీలించారు. డెక్కన్ సిమెంట్ కంపెనీకి భూముల రిజిస్ట్రేషన్ అంశంపై కమిటీ వేయడంతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ బాధితులతో సమావేశమవడం గమనార్హం.

తహసీల్దార్ ను సస్పెండ్ చేయాలి

పేద రైతులకు చెందిన భూములను నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ రూంలో కూర్చొని రిజిస్ట్రేషన్ చేసిన పలిమెల తహసీల్దార్ ను వెంటనే సస్పెండ్ చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి డిమాండ్ చేశారు. మోకా మీద ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వకుండా అక్రమ రిజిస్ట్రేషన్లు చేశారని ఆరోపించారు. ఎంతో కాలంగా భూమిని సాగు చేసుకుంటున్న రైతులకు రిజిస్ట్రేషన్ చేయాలని లేదంటే బాధిత రైతులను కలుపుకొని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలను చేపడతామని ఆయన హెచ్చరించారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

రైతులపై అక్రమ కేసులను ఎత్తివేయాలి

- తొర్రూరులో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ శ్రేణులు

అక్షర దర్బార్, తొర్రూరు : రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పీటిసి మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్యలు డిమాండ్ చేశారు. లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైలులో నిర్బంధించడాన్ని నిరసిస్తూ...బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం బీఆర్ఎస్ నాయకులు తొర్రూరు పట్టణ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రైతుల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలని అన్నారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి జైలులో నిర్బంధించిన రైతులను విడుదల చేసే వరకు పోరాటం చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్, మాజీ కోఆప్షన్ సభ్యులు అంకూస్, బీఆర్ఎస్ నాయకులు కాలు నాయక్, జనార్దన్ రాజు, కడెం యాకయ్య, ముద్దం వీరారెడ్డి, రాయిశెట్టి వెంకన్న, వెంకటరెడ్డి, భూసాని ఉప్పలయ్య, మయూరి వెంకన్న, విజయ్ కుమార్, బోలగాని శ్రీను, ధర్మారపు కిరణ్, మంగళపల్లి వినయ్, మెరుగు ప్రకాష్, కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

స్టాలిన్ పై ఆరోపణ మానుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్

అక్షరదర్బార్, ఏనుమాములు: వరంగల్ నగరంలోని 14 వ డివిజన్ ఎస్సార్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మచ్చర్ల స్టాలిన్ పై చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్ డిమాండ్ చేశారు. స్టాలిన్ భూ కబ్జాదారుడని, ఎస్సార్ నగర్ లో కొన్ని ప్లాట్లు ఉన్నాయని ఆయనపై కొందరు చేసిన ఆరోపణలను మహేష్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎస్సార్ నగర్ శాఖ అధ్యక్షుడు మచ్చర్ల స్టాలిన్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఎస్సార్ నగర్ విషయంలో కొంతమంది నా ఎదుగుదల చూసి ఓర్వలేక సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాలతో సర్వే చేపట్టడం జరిగిందని, ఖాళీ స్థలంలో ఉన్న ప్లాట్లను పరిశీలించి జిల్లా కలెక్టర్ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు దృష్టికి తీసుకువెళ్లటం ద్వారా ఇల్లు లేని నిరుపేద కుటుంబాలను గుర్తించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాను
పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

అక్షర దర్బార్ , నర్సింహులపేట : చారిత్రక కట్టడాలున్న ఉమ్మడి వరంగల్ జిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రాంచంద్రునాయక్ మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాకతీయ రాజులు నిర్మించిన కట్టడాలు, పాలకుర్తి సోమన్న, ఖిలా వరంగల్, కోట, కురవిలో భద్రకాళి సమేతా వీర భద్ర ఆలయం, రామప్పలోని రాతిశిల్పాల కట్టడాలు, గార్లలో వేట వెంకటేశ్వర స్వామి ఆలయం, మరిపెడలో మాకుల వెంకటేశ్వర స్వామి ఆలయం, నర్సిం హులపేటలో వెంకటేశ్వర స్వామి, లక్ష్మీ నర్సింహాస్వామి ఆలయాలు, పాఖాల, లక్నవరం, భీమునిపాదం, ఏడు బావుల జలపాతం వంటి ప్రసిద్దిగాంచినవి ఉ న్నాయన్నారు. కందగిరి పర్వతం ఇవన్నీ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృ ద్దికి నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వీటన్నింటిపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేయాలని కోరారు. బీఆర్ఎస్ ప్ర భుత్వం మహబూబాబాద్ ను జిల్లాగా ప్రకటించి వదిలేసిందన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంతో పాటు పార్లమెంట్ కేంద్రంగా ఉందని, ఇక్కడ ఎక్కువ మంది గిరిజనులు, నిరుపేదలు ఉన్నారని వారి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ కేంద్రం గా టూరిజం డెవలప్ మెంట్ చేస్తూనే ఓరుగల్లును సైతం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు.

రెండు రోజులు నీటి సరఫరా బంద్

- ధర్మసాగర్ 60 ఎంఎల్ డి వద్ద కొనసాగుతున్న పనులు

అక్షరదర్బార్, వరంగల్: ధర్మసాగర్ 60 ఎంఎల్ డి వద్ద నిర్వహణ పనులు కొనసాగుతున్న దృష్ట్యా వరంగల్ నగరంలో బుధ, గురువారం నీటి సరఫరా నిలిపి వేస్తున్నట్లు బల్దియా ఈఈ శ్రీరామోజు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రాంపూర్, మడికొండ, కడిపికొండ, బట్టుపల్లి, కరీమాబాద్, ఉర్సు, శంభునిపేట, శివనగర్, రంగశాయిపేట, ఖిలా వరంగల్, మామునూరు, నాయుడు పెట్రోల్ పంపు ప్రాంతం, తిమ్మాపూ ర్, నక్కలపల్లి, రాంగోపాల్ పూర్, సింగారం, దూపకుంట, వసంతపూర్ ప్రాంతాల్లో రెండు రోజులపాటు నీటి సరఫరా ఉండదని, ఈ నేపథ్యంలో ఆయా ప్రాంత ప్రజలు గమనించి సహకరించాలని ఈఈ కోరారు.

అస్తవ్యస్త డ్రైనేజీని పరిశీలిస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

చెత్తతో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

ఎంపీఓ, కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్

అక్షర దర్బార్, నల్లబెల్లి : పారిశుద్ధ పనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎంపీఓ, గ్రామ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఏబీఎస్ఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ జిల్లా ఉన్నతాధికారులను కోరారు. ఈ మేరకు మంగళవారం నల్లబెల్లి మండల కేంద్రంలో చెత్తతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ నల్లబెల్లి గ్రామంలో సిబ్బంది పారిశుధ్య పనులు చేయకపోవడంతో చెత్త పేరుకుపోయి దుర్గంధం వ్యాపిస్తోందని అన్నారు. పారిశుద్ధ్య నివారణలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అద్ద రాజు, బొమ్మ కంటి అని,మేకల తిరుపతి సిద్దు నరేష్ సాల్మేల్ తదితరులు పాల్గొన్నారు

నాగూర్ల పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల : హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం పరకాల పట్టణ కేంద్రానికి చెందిన దగ్గు విజేందర్ రావు వారి తల్లి కి.శే.దగ్గు లచ్చమ్మ (65) అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. వారితోపాటు జెపాల్ రెడ్డి, భుజంగరావు, నాగేశ్వరరావు, బొచ్చు కుమార్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న నాగూర్ల వెంకటేశ్వర్లు

దర్గ్యా నాయక్ మృతి తీరనిలోటు

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

అక్షర దర్బార్, తొర్రూరు : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దర్గ్యా నాయక్ పాత్ర కీలకమని, ఆయన మృతి తీరనిలోటని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. దర్గ్యా నాయక్ మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అసెంబ్లీ సమావేశాలను ముగించుకొని దర్గ్యా నాయక్ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....రైతుల హక్కుల కోసం, వర్గ విపక్షలకు వ్యతిరేకంగా పోరాడిన వీరుల్లో దర్గ్యా నాయక్ పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి

అక్షర దర్బార్,శాయంపేట: శాయంపేట మండల కేంద్రం నుండి ఆత్మకూరుకు వెళ్లే ప్రధాన రహదారి వెంట సైడ్ డ్రైనేజీ లేకపోవడంతో మురికి నీరు రోడ్డుపై ప్రవహిస్తూ దుర్గంధం వెదజల్లుతుందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి డ్రైనేజీ నిర్మించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శాయంపేట స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. సరైన డ్రైనేజీ వ్యవస్థలేక ఇళ్లలో నుండి వచ్చే వ్యర్థపు, మురికి నీరు రోడ్డుపైనే ప్రవహించడం వల్ల దోమలు, ఈగలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. గ్రామస్తులకు తాగు నీరు లేక ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓ, చిరంజీవి, మండల ఉపాధ్యక్షులు పల్లె బోయిన అభి, సహాయ కార్యదర్శి దాసరి ఉమేష్ లు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలోని అంగన్వాడి నాలుగు సెంటర్లను తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్ తాహసిల్దార్ గుండాల నాగరాజు. వంట చేసే ప్రదేశాన్ని వంట పాత్రలను, ఆహార నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కే శ్రీదేవి, అంగన్వాడీ టీచర్లు పి సరిత, కోడెపాక సుప్రియ, బి రజినీ కుమారి, ఎం లక్ష్మీ, ఆయాలు గర్భిణీ స్త్రీలు,పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలు..

కేక్ కట్ చేసిన మల్లేశం గౌడ్

అక్షర దర్బార్, పరకాల : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల జన్మదిన వేడుకలను పరకాల పట్టణంలో కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆముదాల పెల్లి మల్లేశం గౌడ్ ఘనంగా నిర్వహించారు. పరకాల పట్టణంలోని స్థానిక అనాధ ఆశ్రమంలో పిల్లలతో కేక్ కట్ చేయించి పిల్లలకు స్వీట్లు, కేకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ వైయస్ షర్మిల ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, పసుల లావణ్య రమేష్, మార్క ఉమా దేవి రఘుపతి గౌడ్, బండి రాణి సదానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హాస్టల్ పర్యటన

అక్షర దర్బార్, పరకాల: పరకాల మండలం మల్లక్కపేట సాంఘిక సంక్షేమ హాస్టల్ ను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సందర్శించారు. అనంతరం ప్రిన్సిపల్ తో మాట్లాడి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్, మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, మండల నాయకుడు హేమంత్, పరకాల పట్టణ కార్యదర్శి కోగీల సాయి తేజ, యశ్వంత్, బొచ్చు క్రాంతి పాల్గొన్నారు.

హాస్టల్ ను సందర్శించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

పోడు భూములపై ఆదివాసులకు హక్కు కల్పించాలి

ఏఎస్పీ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్

ములుగు అక్షర దర్బార్ : ఆదివాసుల సాగులో ఉన్న పోడు భూములపై హక్కు కల్పించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ డిమాండ్ చేశారు. మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో ఆ సంఘం మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు అధ్యక్షతన మంగళ వారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ లో ఆదివాసులకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయన్నారు. 1/70 చట్టం అమల్లో ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో ఐటీడీఏ అధికారులు ఆదివాసీల అభివృద్ధిపై ఉదాసీన వైఖరిని ప్రదర్శిస్తున్నారని వాపోయారు. రామచంద్ర పురం, ముత్తారం, తిప్పాపురం, సీతారాంపురం గ్రామాలలో ఆదివాసులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మడకం రమేష్, తుమ్మ సురేష్ కోర్స సారయ్య,తాటి శ్రీను, సోడి రాజు,మడకం దేవి, కుంజ జానకి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఎస్పీ ములుగు జిల్లా కన్వీనర్ సతీష్

సకాలంలో చెల్లించాలి

అక్షర దర్బార్,శాయంపేట: శాయంపేట మండలంలోని రైతులంతా తమ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల సర్వీస్ ఛార్జిలను సకాలంలో చెల్లించాలని విద్యుత్ శాఖ ఏఈ చందూలాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వీస్ ఛార్జ్ సంవత్సరానికి రూ.360 ఉంటుందన్నారు. ఈ సర్వీస్ చార్జీలను డిసెంబర్ నెలాఖరులోపు చెల్లించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలి

శ్రీపాదరావు విగ్రహానికి వినతి పత్రం అందజేత

అక్షర దర్బార్ మల్హార్ : రెండవ విడత ధళిత బంధుకు నిధులు, అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని అమలు చేయాలని మండలంలోని కొయ్యూర్ గ్రామంలో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు విగ్రహానికి దళిత బంధు సాధన సమితి నాయకులు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఫ్రీజింగ్లో ఉన్న రెండో విడత ధళిత బంధు నిధులు విడుదల చేయాలని, బిసి బంధును కొనసాగించాలన్నారు. అర్హులైన వికలాంగులకు ఉపాధి కోరకై ప్రత్యేక నిధులు కేటాయిస్తు మంజురూ చేయారని కోరారు. కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి జిల్లా అధ్యక్షుడు సంపత్ మహరాజ్,జక్కు శ్రావణ్, మండల కన్వీనర్ నార రమేష్, వేల్పుల వెంకటేష్, దామెర ముత్తయ్య, లచ్చన్న, సురేష్,పెద్ద సమ్మయ్య, శంకర్ పాల్గొన్నారు.

చెన్నారావుపేట్ పీహెచ్ సీ వద్ద మాట్లాడుతున్న గోపాల్ నాయక్

చెన్నారావుపేట పీహెచ్‌సీకి అంబులెన్స్ మంజూరు

ఎమ్మెల్యే దొంతికి ధన్యవాదాలు తెలిపిన మండలవాసులు

అక్షర దర్బార్చ, చెన్నారావుపేట: చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ వాహనాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంజూరు చేసినట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా మంగళ వారం ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ పీహెచ్ సీని పట్టించుకున్న పాపాన పోలేదని కానీ ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే విధంగా అంబులెన్స్ సౌకర్యాన్ని తీసుకువచ్చారని ఆయన అన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాదు మధు సుధన్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్ జోరు వీరయ్య గౌడ్ యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్ నాయకులు చేవ్వ వెంకన్న మెంతుల రమేష్ నారాయణ రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు..

సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ

అక్షర దర్బార్, నర్సంపేట: ఆర్టీసీ ఉద్యోగులు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు వహించాలని నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి తెలిపారు. మంగళ వారం నర్సంపేట డిపో ఆవరణలో ఆర్టీసీ ఉద్యోగులకు నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ అవర్నెస్ ట్రైనర్ ఐ. రాజేంద్ర ప్రసాద్ (హైదరాబాద్)డిపో ఉద్యోగులకు సైబర్ నేరాలపట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. మొబైల్ హాక్ చే సినట్లయితే #67#కి డయల్ చేసి తెలుసుకోవడం, తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేసి ఓటిపి చెప్పడం చేయకూడదన్నారు. సైబర్ ఫోన్ వచ్చి మీరు మీకు తెలియకుండా వారికి ఓటీపీ చెప్పిన వెంటనే గంట లోపు 1930 నెంబర్ కి కాల్ చేస్తే లేదా 100 కి డయల్ చేసి విషయం తెలియజేయాలన్నారు . కార్యక్రమంలో నర్సంపేట ట్రైన్ ఎస్సై రోహిత్, డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్, ట్రాఫిక్ సూపర్ వైజర్ డీఎస్ నారాయణ, సెక్యూరిటీ హెడ్ వీరా రెడ్డి,ఆఫీస్ స్టాఫ్ మరియు డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న రాజేంద్రప్రసాద్, ప్రసూన లక్ష్మి

పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ నివాళి..

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని తెలంగాణ ఉద్యమకారులు బిజెపి సీనియర్ నాయకులు దగ్గు విజేందర్ రావు తల్లి దగ్గు లక్ష్మి సోమవారం అనారోగ్యంతో మరణించగా మంగళవారం వారి పార్థివదేవాన్ని పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ సందర్శించి. పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కౌన్సిలర్స్ పోరండ్ల సంతోష్, గొర్రె స్రవంతి రాజు, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్, మార్క ఉమా రఘుపతి గౌడ్, ఏకు రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలుగూరి రాజేశ్వరరావు, బండి శ్రీధర్, బొచ్చు జెమిని, దామ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ

ఆరు ఇసుక టాక్టర్లు పట్టివేత

అక్షర దర్బార్, నర్సింహులపేట : ఇసుక అక్రమంగా తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను రెవెన్యూ, పోలీసులు సిబ్బంది పట్టుకొని సీజ్ చేసినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేసినా, ట్రెంచ్ లను ధ్వంసం చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ నాగరాజు హెచ్చరించారు.

ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు

ఐకెపి అధికారుల తీరుకు నిరసనగా ధర్నా

అక్షర దర్బార్, నల్లబెల్లి: అదనపు కలెక్టర్ ఆదేశాలు పాటించని నల్లబెల్లి మండల ఐకెపి అధికారుల తీరు నిరసిస్తూ ప్రజాసంఘాల, రైతుల ఆధ్వర్యంలో మంగళవారం ఐకేపీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లు కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలో ఐకెపి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లబెల్లి ఐకెపి అధికారులు రైతులకు బారదాన్ ఇవ్వకుండా దళారులకు అప్పగిస్తున్నారని మండిపడ్డారు. తరుగు పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారని, కలెక్టర్ స్పందించి ఐకకేపీలో అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అరుణ రాజన్న మొగిలి కుమారస్వామి వెంకన్న సమ్మయ్య ప్రసాద్ అన్న రాజన్న తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

చిన్నారికి సొంటిరెడ్డి ఆశీర్వదాలు

అక్షర దర్బార్, నెక్కొండ: పట్టణానికి చెందిన దాసరి శ్రీనివాస్ – శ్రీలత దంపతుల ఏకైక కుమార్తె అక్షర సారీ ఫంక్షన్ కు పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి మైనార్టీ నాయకులు ఎండి అన్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు

ఏఈవో ఘరానా మోసం

- రైతుబీమా డబ్బులకు ఎసరు !
- బాధితురాలి అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని సంతకాలు
- రూ.5 లక్షలు తన ఖాతాలోకి ట్రాన్స్‌ఫర్..
- ఆలస్యంగా గుర్తించి నిలదీసిన కుటుంబసభ్యులు
- చెల్లని చెక్ అందించి చేతులు దులుపుకున్న వైనం
- కురవి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు..
- గతంలో పనిచేసిన ప్రాంతాల్లోనూ ఏఈవోపై ఆరోపణలు..

బౌన్స్ అయిన చెక్కును చూపిస్తున్న బాధితురాలు

అక్షరదర్బార్, మహబూబాబాద్ : రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబీమా పథకంలో అవినీతి, అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. కొందరు వ్యవసాయ శాఖ అధికారుల బరితెగింపుతో పథకం పక్కదారి పడు తోంది. ఇలాంటి ఘటనే మానుకోట జిల్లాలో చోటుచే సుకుంది. మరణించిన రైతు కుటుంబానికి రైతుబీమా నగదును అందించాల్సిన వ్యవసాయశాఖ ఎక్స్‌టెన్షన్ అధికారి (ఏఈవో) బాధిత కుటుంబ నిరక్షరాస్యతను ఆసరా చేసుకొని డబ్బులు కాజేశాడు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం గుండ్రాతిమడుగు గేటు తండాలో ఈ సంఘటన జరిగింది. బాధితురాలి కథనం ప్రకారం గుండ్రాతిమడుగు గేటు తండాకు చెందిన గిరిజన రైతు ఈ ఏడాది జూన్ 9న మృతి చెందాడు. నామినీగా ఉన్న ఆయన భార్య బానోత్ ఇరానీ స్థానికుల సహాయంతో రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకున్నారు. అక్టోబర్ 10న బీమా సొమ్ము ఐదు లక్షల రూపాయలు ఇరానీ ఖాతాలో జమయ్యాయి. కానీ ఆ విషయం ఆమెకు తెలియలేదు. ఇరానీ నిరక్షరాస్యురాలు కావడంతో... ఆమె అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న ఏఈవో బానోత్ కళ్యాణ్ రైతుబీమా సొమ్మును దిగమింగేందుకు స్కెచ్ వేశాడు.

నమ్మించి సంతకాలు

కొన్ని సంతకాలు చేస్తే నగదు వెంటనే చేతికి వస్తాయని బాధితురాలని నమ్మించిన ఏఈవో కళ్యాణ్ చెక్కుపై ఆమెతో సంతకం చేయించుకున్నాడు. ఈక్రమంలోనే అక్టోబర్ 19న ఇరానీ ఖాతాలో ఉన్న రూ. 5 లక్షలను ఆమెకు తెలియకుండానే తన ఖాతాకు బదిలీ చేయించుకున్నాడు. నెల తర్వాత ఇరానీ గుండ్రా తిమడుగులోని బ్యాంకుకు వెళ్లి ఆరా తీయగా ఆమె ఖాతాలోని నగదు ఏఈవో కళ్యాణ్ ఖాతాకు ట్రాన్స్‌ఫర్ అయిందని అధికారులు తెలిపారు. దీనిపై ఏఈవో కళ్యాణ్‌ను బాధితులు ప్రశ్నించగా వారం రోజుల్లో డబ్బులు తీసుకోండంటూ ఓ చెక్కు ఇచ్చాడు. కానీ ఆ చెక్కు కూడా బౌన్స్ అయింది. దీంతో దిక్కుతోచని బాధి తురాలు ఇరానీ లబోదిబోమంటూ కురవి పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేస్తారా..? ఉన్నతాధికారులు ఏఈవోపై ఎలాంటి చర్యలు తీసుకుం టారు..? అనేది తేలాల్సి ఉంది. గతంలో కళ్యాణ్ విధులు నిర్వహించిన చోట కూడా ఇలాంటి అవకతవ కలు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి.



టీఆర్పీఎస్ రాష్ట్ర కమిటీలో శాయంపేటకు పెద్దపీట

- పద్మశాలి భవన నిర్మాణ ఇన్చార్జిగా బాసాని చంద్రప్రకాశ్
- రాష్ట్ర కార్యదర్శులుగా సామల మధుసూదన్, కందగట్ల రవీందర్
- రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీలుగా వావిలాల వేణుగోపాల్, గుర్రం అశోక్

అక్షర దర్బార్,శాయంపేట : తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం (టీఆర్ పీఎస్) రాష్ట్ర కమిటీలో శాయంపేట మండ లానికి పెద్ద పీట దక్కింది. మంగళవారం హైదరాబాద్ హరిహర కళాభవన్ లో అధ్యక్షుడిగా వల్లకటి రాజకుమార్ తోపాటు తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం అధ్యక్ష, కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. శాయంపేట మండలా నికి చెందిన సీనియర్ నాయకులు బాసాని చంద్రప్రకాశ్ రాష్ట్ర పద్మశాలి భవన నిర్మాణ ఇన్చార్జిగా నియమితులయ్యారు. అలాగే శాయంపేట మండల కేంద్రానికి చెందిన కందగట్ల రవీందర్, కొప్పుల గ్రామానికి చెందిన సామల మధుసూదన్ రాష్ట్ర కార్యదర్శులుగా, పెద్దకోడెపాక గ్రామానికి చెందిన వావిలాల వేణుగోపాల్, గట్లకానిపర్తికి చెందిన గుర్రం అశోక్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీలుగా ప్రమాణ స్వీకారం చేశారు.

అంతిమయాత్రలో పాల్గొన్న గంట కళావతి

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని తెలంగాణ ఉద్యమకారులు బిజెపి సీనియర్ నాయకులు దగ్గు విజేందర్ రావు గారి తల్లి దగ్గు లక్ష్మి గారు అనారో గ్యంతో మరణించగా మంగళవారం ఆమె అంతిమ యాత్రలో పాల్గొని దగ్గు విజేందర్‌రావును పరా మర్శించిన పరకాల బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి. ఆమెతోపాటు పట్టణ ప్రధాన కార్యదర్శి సాంబరాజు జ్యోతి, బిఆర్ఎస్ నాయకురాలు వడ్డేపల్లి రాణి పాల్గొన్నారు.

ఆక్రమణలపై విచారణ

- ప్రభుత్వ స్థలమని బోర్డులు నాటిన అధికారులు
- సర్కార్ భూముల కబ్జాలపై స్పందించిన ప్రభుత్వ యంత్రాంగం

అక్షరదర్బార్, ఏనుమాముల: వరంగల్ పద్మాలు గవ డివిజన్ పరిధిలోని ఎస్సార్ నగర్ భూఆక్రమ ణలపై వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా ఇక్కడ ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయించారు. అక్రమ నిర్మాణలపై కొద్ది రోజుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై స్పందించిన రెవెన్యూ, పోలీసు అధికా రులు విచారణకు పూనుకున్నారు. ఎస్సార్ నగర్ లో ప్రభుత్వ జాగలను గుర్తించి వాటిలో అక్రమ నిర్మాణాలు జరగకుండా ఉండేలా వరంగల్ తాసిల్దార్ ఇక్బాల్ ఏనుమాముల ఇన్ స్పెక్టర్ రాఘ వేందర్ తో కలిసి ఇది ప్రభుత్వ స్థలమని పేర్కొంటూ మంగళవారం బోర్డులను ఏర్పాటు చేయించారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

అక్షర దర్బార్, మహాదేవపూర్:మండలంలోని బేగ్లూరు గ్రామానికి చెందిన పొట్టపల్లి మధునయ్య అనే వ్యక్తి మంగళవారం ఉరివేసు కొని ఆత్మహత్యకు పాల్పడినట్లు మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మధునయ్య తమ్ముడు రామచంద్రం గత మూడు నెలల క్రితం అనారోగ్య కార ణాలతో మృతి చెందగా మానసికంగా బాధకు లోనై మద్యానికి అలవాటు పడి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి వెనుక పందిరికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు మృతుని భార్య మహేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

లగచర్ల బాధితులను విడుదల చేయాలి

బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు సనత్

అక్షర దర్బార్, పరకాల : లగచర్ల ఘటనలో జైలుపాలయిన రైతులను వెంటనే విడుదల చేయాలని పరకాల మండల యూత్ అధ్యక్షుడు శాతరాశి సనత్ కుమార్ మంగళవారం డిమాండ్ చేశా రు. ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు విడనాడాలని, రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రైతులపై వేధింపులు మానుకోవాలి

రైతులను వెంటనే విడుదల చేయాలి

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాంబాబు

ములుగు అక్షర దర్బార్ : కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగించి హింసించి కుటుంబాలను వేధించడం మానుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు అన్నారు. మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఫార్మాసిటీ నిర్మాణం కోసం లగచర్ల పేద దళిత,గిరిజన రైతుల భూములను బలవంతంగా లాక్కొని రైతులను రోడ్డుపాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి సోదరులు, బంధువుల ఆదేశాలతోనే పోలీసులు రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి విచక్షణ రహితంగా హింసించి కేసులు నమోదు చేశారన్నారు. రైతన్నల చేతులకు బేడీలు వేసి అవమానాలకు గురి చేశా రన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేద రైతులపై కొనసాగిస్తున్న అరాచకాలను వెంటనే ఆపాలన్నారు.రైతులపై పెట్టిన కేసులను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అరాచకాల నుండి దళిత, గిరిజన రైతులను కాపాడుకోవడానికి వారికి అండగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి దర్ర దామోదర్,సీనియర్ నాయ కులు వేల్పూరి లక్ష్మీనారా యణ, ముడుంబా శ్రీనివాస్,జాగర శివాజీ యాదవ్,చిడం రవికుమార్,జాగర శాంతమూర్తి యాదవ్, మహిళా అధ్య క్షురాలు పెనుమత్స మాధురి, జానకమ్మ,జక్కుల సమ్మయ్య, గడ్డం వివేక్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

వరంగల్ అజంజాహి కార్మిక భవన స్థలాన్ని పరిశీలిస్తున్న బీజేపీ నేతలు

రగడ..!

- అజంజాహి కార్మిక భవన్ స్థలంపై దుమారం
- వస్త్ర వ్యాపారిపై భూకబ్జా ఆరోపణలు
- కాంప్లెక్స్ భూమిపూజపై ఆగ్రహావేశాలు
- నిర్మాణాన్ని అడ్డుకుంటామంటున్న కార్మికులు
- ఆందోళనకు సిద్ధమవుతున్న కార్మిక సంఘాలు.. పలు పార్టీలు
- కార్మిక భవన్ స్థలాన్ని పరిశీలించిన బీజేపీ, సీపీఎం, ఎంసీపీఐ నేతలు

అక్షరదర్బార్, వరంగల్: నిజాం హయాంలో నిర్మించిన అజంజాహి కార్మిక భవనం కాలగర్భంలో కలిసిపోవడం.. సుమారు ఎనిమిది దశాబ్దాలుగా కార్మికులకు సభలు, సమావేశాలకు వేదికగా ఉన్న స్థలంలో వాణిజ్య సముదాయం వెలుస్తుండటంతో వరంగల్ తూర్పున అగ్ని రాజుకుంటోంది. వరంగల్ నగరానికి చెందిన ఓ బడా వస్త్ర వ్యాపారి కార్మిక భవన్‌ను కబ్జా చేసి కోట్ల విలువైన స్థలాన్ని ఆక్రమించాడనే ఆరోపణలు వెల్లువెత్తుతుండగానే పాలకులు ఆయనకే అండగా నిలుస్తున్నారనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. గతంలో కార్మిక భవనం కబ్జాను అడ్డుకుంటామని చెప్పిన అధికార పార్టీ నేత ఇప్పుడు ఆ స్థలంలో వ్యాపారి కాంప్లెక్స్ నిర్మాణానికి జరిగిన భూమిపూజ కార్యక్రమానికి హాజరుకావడం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. భవనం కూల్చి కాంప్లెక్సు కట్టేందుకు యత్నించిన సదరు వస్త్ర వ్యాపారిని హెచ్చరిస్తూ గతంలో మావోయిస్టు పార్టీ సైతం లేఖను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే అజంజాహి కార్మిక భవన్ స్థలాన్ని కాపాడుకునేందుకు పలు పార్టీలు, కార్మిక సంఘాలు సిద్ధమవుతున్నాయి. అందులో భాగంగానే ఇవాళ బీజేపీ నాయకులు స్థలాన్ని పరిశీలించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం కలకలంరేపుతోంది.

- కబ్జాకు తెర లేపిన నాయకులు

రాజకీయ నేతలే అజాంజాహి మిల్లు కార్మిక భవనం భూమి కబ్జాకు తెరలేపారనే ఆరోపణలున్నాయి. కార్మిక భవనం స్థలం తనదంటూ కాగితాలు పట్టుకుని తిరుగుతున్న ఓ వ్యాపారి ఎవరో ఎవరికి తెలియదని కార్మిక సంఘం నాయకులు చెప్తున్నారు. రాజకీయ నేతలు అండగా ఉంటున్న ఆ వ్యాపారికి ఈ స్థలం ఎలా వచ్చిందని ప్రశ్నిస్తున్నారు. కోర్టులో ఈ విషయం పెండింగ్‌లో ఉన్నప్పుడు కార్మిక సంఘం భవనం ఎలా నేలమట్టం చేస్తారని నిలదీస్తున్నారు. కార్మికుల సమస్యలు చర్చించుకునేందుకు 75 ఏండ్ల క్రితం అజంజాహి మిల్లు యాజమాన్యం యూనియన్ భవన నిర్మాణం కోసం కేటాయించిన స్థలం ప్రైవేటు వ్యక్తుల చేతికి ఎలా వెళ్లిందని ప్రశ్నిస్తున్నారు. వరంగల్‌లో కోట్ల విలువైన భూమిని అధికార పార్టీ నేతల అండదండలతో ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేయడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- ఊరుకోం.. ఉద్యమిస్తాం

అజంజాహి కార్మిక భవన స్థలాన్ని బీజేపీ నేతలు నేడు సందర్శించారు. ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, నగర మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ జిల్లా అధ్యక్షుడు వంగాల సమ్మిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ప్రదీప్ రావు విలేకరులతో మాట్లాడారు. వరంగల్ కార్మికుల సభలు సమావేశాలకు 75 సంవత్సరాలుగా ఉపయోగపడిన అజాంజాహి కార్మిక భవన స్థలం కబ్జా గురికావడం చాలా బాధాకరం అన్నారు. అజంజాయి కార్మిక భవన ప్రాంగణంలో సోమవారం వాణిజ్య భవన సముదాయానికి భూమి పూజ జరగడం, నగరంలో ప్రముఖ బట్టల వ్యాపారవేత్త ఆధ్వర్యంలో నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ముఖ్య అతిథిగా హాజరు కావడాన్ని తప్పుపట్టారు.

- ఎంతవరకు సమంజసం

కార్మికులు పైసా పైసా కూడబెట్టి 75 సంవత్సరాలు క్రితం నిర్మించుకున్న కార్మిక భవనాన్ని కూల్చివేయడం, కమర్షియల్ కాంప్లెక్స్ కట్టడాన్ని నిర్మించడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. కార్మిక భవన పరిరక్షణ కోసం కార్మిక సంఘాలను ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్మిక భవన స్థలాన్ని కబ్జా చేసి కొనుగోలు చేశానని అంటున్న బట్టల వ్యాపారవేత్త ఇప్పటికైనా మంచి మనసుతో ఆ స్థలాన్ని తిరిగి కార్మికుల సంక్షేమ భవనం కోసం ఇవ్వాలని కోరారు. సీపీఎం, ఎంసీపీఐ నేతలు కూడా కార్మిక భవాని స్థలాన్ని క్షేత్రస్థాయిలో మంగళవారం పరిశీలించారు.

పేదల ఇళ్ల జోలికి హైడ్రా వెళ్లదు

- అనుమతులు లేని కట్టడాలను కూల్చివేస్తాం
- కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు

అక్షరదర్బార్, హైదరాబాద్: రాష్ట్ర రాజధానిలో కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జులై తర్వాత కడుతున్న అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని ఆయన హెచ్చరించారు. అలాగే హైడ్రా ఏర్పడకముందు ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లమని స్పష్టం చేశారు. గతంలో అనుమతులు తీసుకుని ఇప్పుడు నిర్మిస్తున్న వాటి వైపు కూడా వెళ్లమని రంగనాథ్ తెలిపారు. ఇదే సమయంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వాటి కూల్చివేతలు తప్పవని స్పష్టం చేశారు. కొత్తగా తీసుకున్న అనుమతలను హైడ్రా తనిఖీలు చేస్తుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. పేదవాళ్లు, చిన్నవాళ్ల జోలికి హైడ్రా రాదని చెప్పారు. పేదల ఇళ్లు హైడ్రా కూల్చివేస్తుందనే తప్పుడు ప్రచారం నమ్మొద్దని ఆయన నగరవాసులకు విజ్ఞప్తి చేశారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళవారం కూకట్ పల్లిలోని కావలి చెరువు, రాఘవేంద్ర కాలనీ, కాముని చెరువును ఆయన పరిశీలించారు.

- సుందరీకరణ తొందరగా పూర్తి చేయాలి

చెరువుల సుందరీకరణ పనులను జీహెచ్ఎంసీ అధికారులు తొందరగా పూర్తి చేయాలని రంగనాథ్ ఆదేశించారు. చెరువు ఆక్రమణలు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు పాల్పడిన వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థానికుల ఫిర్యాదు మేరకు కూకట్ పల్లిలోని కావలి చెరువు, కాముని చెరువులను పరిశీలించడానికి వచ్చాం. హైడ్రా ఏర్పడక ముందు ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లం. గతంలో అనుమతులు తీసుకొని ఇప్పుడు నిర్మిస్తున్న వాటివైపు వెళ్లం. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వాటి కూల్చివేతలు తప్పదు. కొత్తగా తీసుకున్న అనుమతులను హైడ్రా తనిఖీలు చేస్తుంది. పేదవాళ్లు, చిన్నవాళ్లు జోలికి హైడ్రా వెళ్లదు. పేదవాళ్ల ఇళ్లు హైడ్రా కూల్చివేస్తుందనే తప్పుడు ప్రచారం నమ్మొద్దని రంగనాథ్ అన్నారు.

సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

అక్షరదర్బార్, హన్మకొండ: హన్మకొండ జేఎన్ఎస్ స్టేడియంలో జిల్లాస్థాయి సీఎం కప్ 2024 క్రీడా పోటీలను మేయర్ గుండు సుధారాణి, తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ ఛైర్మన్ ఎర్రబెల్లి వరదరాజేశ్వర్ రావు మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గారు మాట్లాడుతూ.. క్రీడాకారులను ప్రోత్సహించటానికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తోందని, పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చాటాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, కలెక్టర్ సత్య శారదా దేవి, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, గ్రంథాలయ ఛైర్మన్ అజీజ్ ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

- సోషల్ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ.శ్రీలత
- టాస్క్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ప్రారంభం

అక్షరదర్బార్, హన్మకొండ: నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడే ఉపాధి అవకాశాలను అందుకోవచ్చని హన్మకొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ, పీజీ (మహిళ) కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ శ్రీలత తెలిపారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థినులకు నైపుణ్యాల అభివృద్ధిపై వారం రోజులపాటు నిర్వహించే శిక్షణ తరగతులను మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జీ శ్రీలత మాట్లాడుతూ.. శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ మనోజ్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి కమ్యూనికేషన్, మేనేజ్‌మెంట్, అనలిటికల్ లీడర్ షిప్ స్కిల్స్ పెంచుకునేందుకు ఈ శిక్షణ తరగతులు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్ మాలతి, టాస్క్ కోఆర్డినేటర్ కే గీతారాణి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

జమిలి బిల్లుపై ఓటింగ్ కు డుమ్మా

- 20మందికిపైగా ఎంపీలకు బీజేపీ నోటీసులు

అక్షరదర్బార్, ఢిల్లీ: బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న జమిలి ఎన్నికల బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టిన వేళ కొందరు ఎంపీలు సభకు రాకపోవటాన్ని బీజేపీ అధిష్ఠానం తీవ్రంగా పరిగణిస్తోంది. వారికి నోటీసులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. 20 మందికిపైగా ఎంపీలు లోక్‌సభకు గైర్హాజరైనట్టు సమాచారం. జమిలి ఎన్నికల బిల్లులను ప్రవేశపెట్టే సమయంలో పార్టీ ఎంపీలంతా సభలో ఉండాలని బీజేపీ విప్ జారీ చేసింది. ఆ రెండు బిల్లులు ఆమోదం పొందటానికి బీజేపీ ఎంపీల గైర్హాజరు అడ్డంకి కాకపోయినా ప్రభుత్వానికి తగినంత మద్దతు లేదనే విమర్శలకు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చినట్లయిందని కమలనాథులు ఆగ్రహంతో ఉన్నట్లు తెలిసింది.